విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 01 సెప్టెంబరు 2024 8 పేజీలు

ధరల నియంత్రణ ఎక్కడ?

- భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలు
- సామాన్యులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు
- జాడ లేని ధరల నియంత్రణ అధికారులు
- నేటి నుంచి 5వ తేదీ వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు
- 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా

మార్కెట్‌లో నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటాయి. దీనికి తోడు కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు కొని తినలేని పరిస్థితి.. గత కొన్ని రోజులుగా కూరగాయలను కృత్రిమ కొరత సృష్టిస్తూ ధరలు పెంచి వ్యాపారులు అమ్ముతున్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసం మొదలుకొని సంక్రాంతి పండుగ వరకు కూరగాయల ధరలు తక్కువగా ఉండేవి. ప్రస్తుత సంవత్సరం మార్చి నెల నుంచే ధరలు కొండెక్కి కూర్చున్నాయి. కూరగాయల ధరలు అమాంతం పెరగడంతో సామాన్య, మధ్య, పేద వర్గాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదంతటికి కారణం గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయల సాగు చేయకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో కూరగాయ ధరలు పెంచి అమ్మాల్సి వస్తోందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ధరలను నియంత్రించాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో గత రెండేళ్ల నుంచి నిత్యావసర ధరలు నిలకడగా ఉండడం లేదు. ఈరోజు ఉన్న ధర మరుసటి రోజుకు మారిపోతున్నది. వినియోగదారులు తప్పనిసరి పరిస్థితులలో అధిక మొత్తంలో ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. చాలామంది అప్పుల పాలవుతూ జీవనం సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఎప్పటికప్పుడు ధరలను పరిశీలించి.. వాటిని నియంత్రించాల్సి ఉన్నా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

కూరగాయల పంటలు లేకపోవడమే కారణమా?

గ్రామీణ ప్రాంతాలలో రైతులు సాగు చేసే కూరగాయలు మార్కెట్ కు వస్తేనే ధరలు తగ్గుముఖం పడతాయి. రైతుల వద్ద కూరగాయలు లేకుంటే ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో చాలావరకు కూరగాయల పంటలు సాగు తగ్గింది. దీంతో స్థానిక వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తున్నారు. దీంతో రవాణా, ఇతర చార్జీలతో కలిపి విక్రయిస్తారు. దాని మూలంగా మార్కెట్లో కూరగాయల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

ధరలను నియంత్రించే వారేరి?

మార్కెట్లో పెరిగిన నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయల ▶మిగతా 2లో

రసాభాసగా కౌన్సిల్

బాహాబాహీకి దిగిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర-పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. కౌన్సిల్ సమావేశం జరుగుతుండగానే ఇద్దరు మున్సిపల్ అధికారులు బాహా బాహికి దిగి పరువు తీసుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు విషయంపై మున్సిపల్ కమిషనర్ కనకారావు, డిఈ భవాని శంకర్‌ల మధ్య వివాదం పెరిగింది. అది వ్యక్తిగత దూషణల వరకు వెళ్లి కొట్టుకునే స్థాయికి చేరింది. కౌన్సిల్ సభ్యులు ఉన్నారని కూడా చూడకుండా ఒకరిపై ఒకరు పరస్పర దాడులు చేసుకున్నారు.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర- కాకినాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా అధికారులు, మండల తహసీల్దార్ లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చెయ్యాలని, అవసరమైన సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కూలిపోయే భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ -1800 4253077 సమాచారం అందించాలని తెలిపారు.

నగరం జలమయం

విశాలాంధ్ర -ఏలూరు : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు నగరం తడిసి ముద్దయింది. శుక్రవారం ఉదయం ప్రారంభమైన జోరువాన శనివారం సాయంత్రం వరకు కురుస్తూనే ఉంది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లు అన్ని వర్షం నీటితో నిండిపోయాయి. భారీ వర్షానికి రోడ్లన్నీ గోతులు పడి ధ్వంసం అయ్యాయి. ఏలూరు ఒకటో పట్టణం లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ పొంగి పొర్లాయి. వాటిలోని మలమూత్రాదులు రోడ్లపైకి చేరడంతో ఒకటవ పట్టణ ప్రాంతం అంతా ముక్కుపుటాలు అదిరిపోయే తీవ్రదుర్గంధం వెదజల్లింది. వీటిలోంచి వెళ్లడానికి ద్విచక్ర వాహనదారులు , పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏలూరు రెండవ పట్టణ పరిధిలోని ఎన్ ఆర్ పేట,శాంతినగర్, ఆర్ఆర్ పేట, పవర్ పేట, అశోక్ నగర్, పోస్టల్ కాలనీ, రామకృష్ణాపురం, అగ్రహారం, వంగాయ గూడెం, సత్రంపాడు లలో ప్రధాన ▶మిగతా 2లో

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్లు

విశాలాంధ్ర-భీమవరం/ ఏలూరు : భారీ వర్షాల నేపథ్యంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న ఒకటి, రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో జిల్లా అధికారులు, మండల తహసీల్దార్‌లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శిథిలావస్థలో వున్న భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో భీమవరం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08816-299219 ను ప్రజలంతా ▶మిగతా 2లో

నూజివీడు పెద్ద చెరువుకు గండి

విశాలాంధ్ర- నూజివీడు : శుక్రవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి పై ప్రాంతాల నుండి వరద ఉద్ధృతి ఎక్కువ కావడంతో నూజివీడు పట్టణంలోని పెద్ద చెరువు గండిపడింది. శనివారం మధ్యాహ్నం సమయంలో పెద్దచెరువు గండి పడడంతో చెరువు సరిహద్దునున్న పట్టణంలోని కొప్పు వెలమపేట నీట మునిగింది. చెరువుకు గండి పడి వరద నీరు అంతా వెలంపేటలోని గృహాలను నీట ముంచెత్తాయి. దీంతో ఈ ప్రాంత ప్రజానీకం భయాందోళనకు గురయ్యారు. అధికారులు వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు.

పేదలకు ప్రభుత్వ అండ

కలెక్టర్ చదలవాడ నాగరాజు

విశాలాంధ్ర-కాళ్ళ: పేదలకు ఇబ్బంది కలగకుండా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఒక రోజు ముందే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.కాళ్ల మండలం పెద్ద అమిరం ఎస్.సి. కాలనీలో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. దివ్యాంగులకు రూ.6 వేలు చొప్పున, వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు చొప్పున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. వృద్ధాప్యంతో మంచం దిగలేని పరిస్థితిలో గుడిసెలో ఉన్న కరిపల్లి వెంకటేశ్వరరావు వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసి, వారి యోగక్షేమాలను ఆరా తీశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిపి పిడి ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపాల్, ఏపీవో పెన్షన్స్ టి.మురళీకృష్ణ, ఎంపిడిఓ జి.స్వాతి, సర్పంచ్ డి.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కూలిన చెట్టు

విశాలాంధ్ర-లింగపాలెం: ఎడతెరిపి లేకుండా శనివారం కురిసిన వర్షంతో లింగపాలెం మండలంలో జనజీవనం స్తంభించింది. వర్షం వల్ల నిత్యావసర పనులు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. ధర్మాజీ గూడెంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్టు కూలి వెళుతున్న కారుపై పడింది. దీనివల్ల కారు అద్దాలు పగిలాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. స్థానికులే చెట్టుకొమ్మలు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. సింగగూడెం నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గం జలమయం అయింది. ఈ మార్గంలో గోతులు ఉండటంతో నీరు నిలిచి రాకపోకలు స్తంభించాయి. మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాలకు వెళ్లే రహదారులు గోతులు పడి ఉండటంతో వీటిలో నీరు నిలిచి రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. విద్యాలయాలకు సెలవు ప్రకటించడంతో పిల్లలు ఇళ్ల నుంచి బయటకు రాలేదు. ఇటీవల పోసిన మిర్చి నారులు నీటిలో మునిగాయి. వీడని వర్షాలతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

జోరు వర్షంలోనూ ఆగని పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కామవరపుకోట: జోరున వర్షంలోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగడం విశేషం. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పిలుపుమేర సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ముందు రోజైన శనివారం నాడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయాలన్న ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని పింఛన్లను పంపిణీ చేసినట్లు చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు తెలిపారు. గురువారం కామవరపుకోట పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు జయకృష్ణ,నెక్కలపు గంగాధర్ రావులు పాల్గొన్నారు.

కోట మండలంలో 93 శాతం పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కామవరపుకోట: కామవరపుకోట మండలంలో శనివారం సాయంత్రం నాటికి 93% పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో జె.స్వర్ణ భారతి తెలిపారు. మండలంలో అన్ని గ్రామ పంచాయ తీల్లో తెల్లవారుజామునుండే పింఛన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. మండలంలో 8132 పింఛనుదారులకు గాను 7590 లబ్ధిదారులకు రు. 3,19,95,500 లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టండి

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలపై స్థానిక కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విలతో అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆయా జిల్లాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను ఆదేశించారన్నారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.పూరిగుడెసెలు, ధిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించి వాటిలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వరదనీటి స్థాయి పెరిగిన వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల న్నారు. పశువులకు ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, పశువులు వ్యాధుల బారిన పడకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాక్సిన్లు వేయాలని పశుసంవర్ధక శాఖ జెడి నెహ్రూబాబును మంత్రి ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోనూ పాము కాటు చికిత్సకు సంబం ధించిన యాంటీ వీనం మందులు సరిపడా స్టాక్ ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని మంత్రి ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి, ఏలూరు ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి, డీఆర్డీఏ పీడీ విజయరాజు, ట్రాన్స్కో ఎస్ఈ సల్మాన్ రాజు, డీఈఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణరాజు, పౌర సరఫరాల సంస్థ డిఎం మంజుభార్గవి, ప్రభుతులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

(1వ పేజీ తరువాయి)

ఉపయోగించుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని, మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. మ్యాన్ హోల్స్, కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వశిష్ట గోదావరినది పరివాహక ప్రాంత ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలనూ తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో తన ఛాంబర్ నుంచి శనివారం కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకో కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయితీరాజ్, నీటి పారుదల, వైద్యారోగ్యశాఖ, విద్యుత్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన, గృహనిర్మాణ శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాజ్‌వేలు, కల్వర్టులవద్ద కాపలా ఉంచాలని, నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వైర్లు తెగిపడటం కారణంగా ఎక్కడా ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏపిఈపిడిసిఎల్ అధికారు లకు సూచించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 1800 233 1077, 94910 41188 ఐటిడిఏ కోటరామచంద్రపురం 08821-232221 ఆర్డీఓ ఆఫీస్,ఏలూరు - 08812-232044 - 9491041424 ఆర్డీఓ ఆఫీస్, జంగారెడ్డిగూడెం - 8309705048 ఆర్డీఓ ఆఫీస్, నూజివీడు - 08656-232717 విద్యుత్ శాఖ - 9440902926 ఏలూరు నగరపాలక సంస్థ - 08812-222200, 232101.

జలమయం

(1వ పేజీ తరువాయి)

రహదారులన్నీ మోకాలి లోతు నీటితో నిండిపోయాయి.డ్రైన్లలో బురద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. ఈ బురద నీటిలో వెళ్లడానికి వాహనదారులు అష్ట కష్టాలు పడ్డారు.ఆయా మార్గాల్లో ఏది రోడ్డు, ఏది డ్రైనో తెలియక ప్రజలు తికమక పడ్డారు. ఏలూరు కార్పొరేషన్ లో విలీనమైన 7 గ్రామాలలో కూడ పల్లపు ప్రాంతాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ముఖ్యంగా ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, కలెక్టరేట్,రాజీవ్ స్నేహ వారధి, పోస్టల్ కాలనీ వద్ద రైల్వే ట్రాక్, కొత్త బస్టాండ్ ,పాత బస్టాండ్లలోకి మోకాళ్లలో వర్షం నీరు వచ్చి చేరింది. శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జిల్లా కలెక్టర్ పాఠశాలలు ,కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఇక నగర పరిసర ప్రాంతాలైన వట్లూరు,చాటపర్రు, దుగ్గిరాల, శనివారపేట, తంగెళ్ళమూడి,కొత్తూరు ,జాలిపూడి, మాదేపల్లి, శ్రీపర్రు, పోణంగి తదితర గ్రామాల్లోని పొలాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరి చేరడంతో వరి చేలు నీట మునిగాయి. ఆదివారం వరకు పరిస్థితి ఇదే విధంగా ఉండవచ్చునని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

నియంత్రణ ఎక్కడ?

(1వ పేజీ తరువాయి)

ధరలను నియంత్రించే వారు కరువయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరల నియంత్రణపై దృష్టి సారించడం లేదు. దీంతో ఏ నెలకి ఆ నెల నిత్యావసర ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి సమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు దిగి రాలేదు. దీంతో రవాణా వ్యయం పెరగడం కూడా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు దలకు కారణమని అధికారులు తెలుపు తున్నారు. పెరిగిన నిత్యావసర ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని వామపక్షాలు, ప్రజా సంఘాలు గొంతెత్తి చాటు తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితులలో నేటి నుండి సిపిఐ ఆధ్వర్యంలో 5వ తేదీ వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆందోళనలు నిర్వహించి, ఈనెల 6వ తేదీన కలెక్టరేట్ ల వద్ద ధర్నా నిర్వహించడానికి సమాయత్తం అవుతోంది. పాలకులు ఇకనైనా ధరల నియం త్రణపై దృష్టి సారించి సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలు ఉండేలా దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. లేదంటే కూటమి ప్రభు త్వంపై మరో పోరాటానికి సిద్ధం కాక తప్పదు.

జోరువానలోనే పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర- లింగపాలెం: వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామాలలో వార్డు, వార్డులలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సింగగూడంలో జరిగిన పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెన్షన్ దారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందించిందని, ఒకటవ తేదీ సెలవు కావడంతో పెన్షన్ దారులకు ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని కొనియాడారు. మండలంలో 8001 మందికి పెన్షన్లు అందించాల్సి ఉండగా శనివారం7,800 మందికి పెన్షన్లు అందించినట్లు ఎంపీడీవో ఆశీర్వాదం తెలిపారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : మనిషి విలువైన ప్రాణాలు కాపాడడానికి రక్తం చాలా విలువైనదని అందుకోసం మాన వతా దృక్పథంతో ప్రతీ ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజైన సెప్టెంబర్ 2 ను పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందుకోసం స్థానిక మాగంటి కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 2 న వెయ్యి యూనిట్ల రక్తాన్ని సేకరించుటకు శ్రీకారం చుట్టామని బొలిశెట్టి తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం చేయడానికి 5 బ్లడ్ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు గోపికృష్ణ వర్తనపల్లి కాశి నీలపాలదినేశ్ పుల్లా బాబి సజ్జా సుబ్బు కేశవభట్ల విజయ్ చెరుకూరి పండు రౌతు సోమరాజు మద్దాల మణికుమార్ బి. ముఖేష్ వెజ్జు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక భద్రత, సేవలో 68 సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : దేశ ప్రజలకు ఆర్థిక భద్రత, ప్రభుత్వాలకు లక్షల, కోట్ల రూపాయల చేయూత ఇస్తూ ప్రభుత్వ రంగ అగ్రగామి ఆర్థిక సంస్థగా జీవిత బీమా సంస్థ అభివృద్ధి చెందిందని, బీమా విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ పేర్కొన్నారు. సెప్టెంబర్1 బీమా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 68 సంవత్సరాలుగా జాతి, జనుల సేవలో అగ్రభాగాన ఎల్ ఐ సి నిలిచిందన్నారు. 1956 లో రూ.5 కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన ఎల్. ఐ. సి. ,ఈనాడు 52 లక్షల కోట్ల ఆస్తులతో ప్రపంచస్థాయి బీమా సంస్థ గా 40 కోట్ల పట్టాదారుల కొంగు బంగారం గా సేవలు అందిస్తోందన్నారు. బీమా ప్రీమియం పై జి.ఎస్.టి.ని తొలగించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఎల్.ఐ.సి.మరింతగా సేవలు అభివృద్ధి చేయాలని కోరారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి నెల ఒకటో తేదీన పంపిణీ చేసే, పింఛన్ల కార్యక్రమంలో భాగంగా మండలంలో సరిపల్లి గ్రామంలో వీఆర్వో అడపా రాంబాబు వర్షాలు సైతం లెక్కచేయకుండా , పింఛన్లను పంపిణీ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇచ్చే పింఛన్ లు ఒకరోజు ముందుగా ఇవ్వడంతో పింఛనుదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు.



ప్రజా శ్రేయస్సుకు పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : ప్రజా శ్రేయస్సు కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. 30వ తేదీ సాయంత్రం నుండి ఏలూరులో ఎడతెరిపి లేకుండా జోరువాన కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుని అందుకుని

శనివారం తెల్లవారుజాము నుండే ఎమ్మెల్యే బడటి చంటి, మేయర్ నూర్జహాన్ పెదబాబు, జనసేన నేత రెడ్డి అప్పలనాయుడులు నగరంలో కలియతిరిగి పింఛన్లు పంపిణీని పరిశీలించారు. ఇందులో భాగంగా 28వ డివిజన్ పరిధిలోని బీడీకాలనీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ అన్నవనేని భాను ప్రతాప్, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ తంగిరాల అరుణ, నాయకులు రెడ్డి నాగరాజు, తంగిరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లకు విషపు ఈగల తుట్టె ధ్వంసం

విశాలాంధ్ర-నరసాపురం: మండలంలోని రుస్తుంబాద గ్రామంలో స్థానిక లెప్రసి హాస్పిటల్ ఎదురుగా కాలువ అవతల గల రోడ్డు పక్కన వ్యవసాయ పొలాలుగా అనుకుని ఉన్న ఒక మామిడి చెట్టుకు

విషపు ఈగల తుట్టు పట్టింది. ఈ ఈగలు అత్యంత ప్రమాదకరమని ప్రజలు భయభ్రాంతులవుతున్నారని తెలిసి "విశాలాంధ్ర లో ప్రచురించిన చెట్లకు విషపు ఈగలు - భయాందోళనలో ప్రజలు' వార్త కథనానికి స్పందించిన స్థానిక సర్పంచ్ బందెల భారతి హుటాహుటిన చర్యలు చేపట్టారు.పగటి సమయంలో ఈగలను హతమార్చడం సాధ్యం కానందున రాత్రి సమయంలోనే తుట్ట లో ఉన్న ఈగలను హతమార్చారు. గోనె సంచులు, పెట్రోల్ ను ఉపయోగించటం ద్వారా పెద్ద ఎత్తున మంటతో తుట్ట ను పూర్తిగా కాల్చివేశారు. రాత్రి సర్పంచ్ ఆధ్వర్యంలో తూర్పుతాళ్లుకు చెందిన దుర్గా ప్రసాద్ విషపు ఈ గల తుట్టెను కాల్చివేశారు. ఒక్క ఈగ కూడా బయటికి వెళ్లకుండా పక్కా ప్లానింగ్‌తో చెయ్యకపోతే చెదిరి పోయిన ఈగలు కుడితే చాలా ప్రమాదం జరుగుతుంది. బాగా చీకటి వచ్చ తర్వాత పెట్రోల్ గోనెసంచులు ఉపయోగించి పూర్తిగా కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, ఉప సర్పంచ్ యడ్లపల్లి తాతాజీ, హరిబాబు, మైలా బత్తుల రెడ్డి, భానుతదితరులు పాల్గొన్నారు.

చెరువులా మారిన జాతీయ రహదారి

విశాలాంధ్ర - మొగల్తూరు: మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో 216వ జాతీయ రహదారి నీట మునిగింది. దీంతో రహదారి చెరు వును తలపించడంతో

రహదారిపై ప్రయాణాలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు డ్రైనేజీ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వర్షం వచ్చినప్పుడల్లా ఈ సమస్య పునరావృతం అవుతుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఈ రహదారిపై మచిలీపట్నం-విజయవాడ తరచు ఆర్టీసీ బస్సులతోపాటు అనేక ప్రైవేటు వాహనాలు ప్రయాణం చేస్తూ ఉంటాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ ప్రక్షాళన చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి రేషన్ పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం : పౌర పంపిణీ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం, పంచదారను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బియ్యం కార్డుదారులకు అందజేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎన్.సరోజ తెలిపారు. కార్డుదారులందరికీ బియ్యం ఉచితంగానూ, అంత్యోదయ కార్డుదారులకు కిలో పంచదార రు.13.50కు, మిగతా కార్డుదారులకు కిలో రు.17కు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.

శరవేగంగా పెన్షన్ల పంపిణీ

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-వీరవాసరం: జిల్లా వ్యాప్తంగా శరవేగంగా పెన్షన్ల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండల కేంద్రం సచివాలయం 1, 2 పరిధిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గుండా నాగరత్నం, పైడికొండల సత్యవతి, పైడి కొండల వీరవేణి లకు రూ.4 వేలు చొప్పున, గుణ్ణం శ్రీ వెంకటేశ్వర్లు దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ను లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. జిల్లాలో ఎక్కడెక్కడ పెన్షన్ల పంపిణీ నిదానంగా జరుగుతుందో అలాంటి చోట్ల పెన్షన్ల పంపిణీ వేగవంతంగా చేపట్టేలా సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఏ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

వీరవాసరం సచివాలయం-2 పరిధిలోని పైడికొండల సత్యవతి, పైడికొండల వీరవేణ అభయ హస్తం పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలు పైడికొండల విజయలక్ష్మి మెడికల్ పెన్షన్ మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా ఆయన స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీరవాసరం ఎంపీడీవో టి.విజయ సారధి, పింఛన్లు పంపిణీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: యువత సక్రమమైన మార్గంలో జీవనం సాగించడం వల్ల సమాజానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని తహసిల్దార్ నజీమ్ అన్నారు. లింగపాలెం పంచాయతీ శివారు గ్రామమైన కళ్యాణం పాడులో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి పౌరునికి సమాజంలో జీవించటానికి అనేక హక్కులు కల్పించబడ్డాయని వాటిని సద్వినియోగించు కోవాలని ఈయన కోరారు. చట్టాలను సద్వినియోగించుకోవాలని చట్టాలను దుర్వినియోగం చేసుకోకూడదని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి గ్రామాలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం, ఎస్సై వెంకన్న, మండల విద్యాశాఖ అధికారి రామారావు, రవీంద్ర, మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ శ్రీహరి, గ్రామ పెద్దలు తగరం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

కారుమూరి మాటలు ప్రజలు నమ్మరు

విశాలాంధ్ర- తణుకు: ప్రతిపక్షానికి కూడా నోచుకోని వైసీపీ పార్టీ మాజీ మంత్రి కారుమూరి కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన 80 రోజుల తర్వాత బయటకు వచ్చిన మాజీ మంత్రి కారుమూరి కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రజలకు మంచి చేస్తే ప్రజలు వైసీపీను కేవలం 11 స్థానాలకే ఎందుకు పరిమితం చేశారని ప్రశ్నించారు. బీసీ అని చెప్పుకున్న మాజీ మంత్రి కారుమూరి కులాల మధ్య కుంపట్లు రాజేశారని తణుకు నియోజకవర్గంలో కనీసం కారుమూరికి

30 శాతం ఓట్లు కూడా సాధించలేకపోయారని ఎద్దేవా చేసారు. రైతులను ఆదుకునే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, సెప్టెంబర్ మూడో తారీకు రైతులు అందరికీ ఇన్పుట్ సబ్సిడీలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ,మాజీ ఏఎంసి బసవ రామకృష్ణ,పితాని మోహన్,వావిలాల సరళాదేవి, తణుకు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కాల వేణు,బిజెపి నాయకులు అయినపూడి శ్రీదేవి ,కామర్సు ధనలక్ష్మి,కిర్మణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మాజీ ఛైర్మన్ కృషి

విశాలాంధ్ర-వీరవాసరం: పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలతో ఎంతో కృషి చేశారని సర్పంచ్ గెద్దం భారతి అన్నారు. మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2021-2024 వరకు పేరెంట్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేసిన గుబ్బల సత్యనారాయణ దంపతులను, పేరెంట్ కమిటీ సభ్యులను ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ హైస్కూలు అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు అనేక కార్యక్రమాలలో తనవంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి కదలి నెహ్రూ, ప్రస్తుత పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ శలా భవాని, వైస్ ఛైర్మన్ పంజా దుర్గా వెంకట గణేష్, ఉపాధ్యాయులు వీరవల్లి నాగేశ్వరరావు, కాయల వీరస్వామి, అంగర వేణు, గజేంద్రగట్కర్, సూర్యవాణికుమారి, జూనియర్ అసిస్టెంట్ బోసు దుర్గాప్రసాద్, మాజీ పేరెంట్ కమిటీ వైస్ ఛైర్మన్ కదలి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గురువులే మార్గదర్శకులు

విశాలాంధ్ర -భీమవరం: పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు మార్గదర్శకులు గురువులేనని, గురువు లేని వ్యవస్థ గానీ గురువు లేని వారు లేరని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే తన

క్యాంపు కార్యాలయంలో శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో జరగనున్న గురుపూజోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహా మహోపాధ్యాయులుగా రాష్ట్రపతి స్థాయికి వెళ్లడం ఉపాధ్యాయులకే కాకుండా సమాజానికే గర్వకారణమని, ప్రతి అంశాన్ని భావితరాలకు తెలియజేయాలని వారోత్సవాలను నిర్వహించ దం అభినందనీయమన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి 5వ వరకు భీమవరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుక లను ఇన్నర్ వీల్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామని, 1,2,3 తేదీల్లో విద్యార్థులకు పోటీలు, 4న ఎమ్మెల్యే చేతుల మీదుగా 24 మంది ఉపాధ్యాయులకు సత్కారం, 5న ముగింపు కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పొత్తూరి బాపిరాజు, వబిలిశెట్టి రామకృష్ణ, అడబాల రామాంజనేయులు పాల్గొన్నారు.

భారీ వర్షంలో పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-తణుకు: మాట తప్పను అని ప్రగల్భాలు పలికిన వైఎస్ జగన్ వెయ్యి రూపాయలు పెంచడా నికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

కార్యక్రమంలో భాగంగా శనివారం 5.45 నిమిషాలకే ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు మండలం మండపాక, ఇరగవరం మండలం కావలిపురం, అత్తిలి మండలం పాలి తణుకు పట్టణంలో 16 వార్డు నందు భారీవర్షంలో సైతం ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు.

కుక్కునూరులో : మండలంలో జోరు వానలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6

గంటలకే నేరుగా ఇంటింటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముల్లిశెట్టి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, యుగంధర్, బాలాజీ, సచివాలయ సిబ్బంది అఫ్సర్ పాషా, వీఆర్వో పెంటరావు పాల్గొన్నారు.

రైతే రాజు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : రైతే రాజు అనే నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేస్తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు

అన్నారు. శనివారం బర్రింకలపాడు ఆయన నివాసం వద్ద పొలం పిలుస్తోంది పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు రావాలంటే వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి మంగళ, బుధవారాలలో ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ బుచ్చిబాబు, నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, పండు భాస్కర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడును ముంచెత్తిన భారీ వర్షాలు

విశాలాంధ్ర- నూజివీడు : మెట్ట ప్రాంతమైన నూజివీడును వరద ముంచెత్తింది. శుక్రవారం రాత్రి నుండి ప్రారంభమైన భారీ వర్షం శనివారం అంతా కొనసాగింది. వాగులు వంకలు ఏకమయ్యాయి. నూజివీడు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కొన్నిచోట్ల ప్రధాన రహదారులపై వర్షపు నీరు వరద రూపంలో ప్రవహించడంతో రాకపోకలు స్తంభించి ప్రజానీకం ఇబ్బందులు పడ్డారు. నూజివీడు - విసన్నపేట ప్రధాన రహదారిలో మామిడి పరిశోధన కేంద్రం వద్ద, వెంకటాద్రి పురం కావిడి చెరువు వద్ద వర్షపు నీరు రహదారిపై ప్రవహించడంతో రాకపోక లకు ఇబ్బంది కలిగింది. మండలంలోని పోతిరెడ్డిపల్లి రహదారిలో ఇరువైపులా ఉన్న ఊట వాగు, రామిలేరు పొంగి పడడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పోతిరెడ్డిపల్లి

గ్రామంలోని ఎర్రకాలువ తెగడంతో గ్రామంలోని ఎస్సీ కాలనీ నీట మునిగింది. 24 గంటలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలం లోని చెరువులన్నీ నిండాయి. పలు గ్రామాల్లో చెరువులు కలింగలు తిరిగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షం ఇలానే కొనసాగితే ఉధృతి పెరిగి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామాల్లోని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నూజివీడు మండలంలో ప్రధానంగా సాగవుతున్న విత్తన పత్తిపై ఈ వర్షం ప్రభావం అధికంగా ఉంది. కొన్నిచోట్ల వరద ఉధృతి ఎక్కువగా ఉండంతో పత్తి చేలు నేల వాలాయి. అలాగే కొన్ని గ్రామాల్లో సాగు చేస్తున్న మినుము పంట నీట మునిగి ఇసుక మేటలు వేసింది. మగనుల్లో వరి సాగు చేస్తున్న రైతులు సైతం అధిక వర్షాలకు వర్షాలు ఉండటంతో పొలాలకు గండ్లు పెట్టి నీటిని బయటికి పంపే ప్రయత్నాలు చేపట్టారు.

నిరుపేదల బాధలు గుర్తిస్తున్న ప్రభుత్వం

రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర -పోడూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుపేదల బాధలు గుర్తిస్తున్నదని అందువలనే సెప్టెంబరు 1న సెలవు కావడంతో రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకరోజు ముందుగానే అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించి ఇస్తున్నదని రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళి, లబ్ధిదారుల ఆరోగ్య వివరాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పింఛను సొమ్మును మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ఆదరణ లేక నిరాదరణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇచ్చిన మాట ప్రకారం విడతల వారి కాకుండా ఒకేసారి పెంచుతూ ఒకటవ తేదీన ఉదయాన్నే ప్రతిగడపకు వెళ్ళి అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు యస్.యం. ఫాజిల్, యంపిడివో డి.సుహాసిని, రెవిన్యూ ఇన్స్పెక్టరు కె. రాంబాబు, సర్పంచి తానేటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లా రహదారులు- ముంపున కాలనీలు స్తంభించిన జనజీవనం

విశాలాంధ్ర - ముదినేపల్లి : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రధాన రహదారులు చెరువుల్లా మారగా లోతట్టు కాలనీలు ముంపున ఉన్నాయి. ముదినేపల్లి

అంబేద్కర్ నగర్ కాలని, పెయ్యేరు వైయస్సార్ కాలని, దేవరం, కాకరవాడ, శ్రీహరిపురం కాలని పలు లోతట్టు ఇళ్లు, కాలనీలు వర్షపు నీటితో ముంచెత్తాయి. ముదినేపల్లి-గుడివాడ ప్రధాన రహదారి, గురజ రోడ్డు, వడాలి-చిగురుకోట రోడ్డు , వైవాక ప్రధాన రహదారులు తటాకాల్లా మారాయి. వర్షంతో జనజీవనం స్తంభించింది. పోలీస్ స్టేషన్ వద్ద ఆర్ అండ్ బి రహదారిపై వర్షపు నీటితో వాహనాలు పల్టీలు కొడుతున్నాయి. లోతట్టు కాలనీలు రహదారులపై ఉన్న వర్షపు నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

డిపార్టుమెంట్‌లో చేసిన సేవలు ఎనలేనివి

ఎస్.పి. అద్నాన్ నయీం అస్మి

విశాలాంధ్ర -భీమవరం. టౌన్ : పోలీస్ డిపార్ట్మెంట్ లో మీరు చేసిన సేవలు అనలేనివని వీరి స్ఫూర్తి తీసు కుని ప్రతి ఒక్కరు పని చేయాలని, జిల్లా ఎస్.పి.

అద్నాన్ నయీం అస్మిఅన్నారు. శనివారం పోలీస్ కార్యాలయంలో పలువురు పదవి విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్.పి. ఘనంగా సన్మానించి జ్ఞాపకలు అందజేశారు.అనంతరం ఎస్.పి.మాట్లాడుతూ వీరు పోలీస్ డిపార్ట్మెంట్‌కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.

వారి భావి జీవితం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీ.ఎస్.పి. ఎం.సత్యనారాయణ, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు, సైబర్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ ఆర్.ఎస్కె.బాజీలాల్, ఏఓ రామ్ కుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేస్తే మంచి గుర్తింపు

జిల్లా వైద్య శాఖ అధికారి మహేశ్వరరావు

విశాలాంధ్ర-భీమవరం టౌన్: విధి నిర్వ హణలో ఉన్నప్పుడు మంచి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి. మహేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం పశిష్ట కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమంలో వివిధ హోదాలలో 40 సంవత్సరములుగా పని చేసిన పారా మెడికల్ అధికారి గంటా ప్రతాప్ కుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గా 38, సంవత్సరాలు పని చేసిన కె.వి శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా వైద్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా ప్రతాప్ కుమార్, కెవి శ్రీనివాసరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ పదవీకాలంలో చేసిన సేవలు చిరకాలంగా గుర్తు ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా

పదవీ విరమణ పొందుతున్న గంట ప్రతాప్ కుమార్,కె.వి శ్రీనివాసరావుల దంపతులను, జిల్లా సహాయ వైద్య శాఖ అధికారి భాను నాయక్, సిబ్బంది పుష్పగుచ్చాలు మెమెంటోలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ వైద్య శాఖ అధికారి భాను నాయక్ డాక్టర్ ధనలక్ష్మి, గణాంక అధికారి ప్రసాద్,ఆఫీస్ సూపరింటెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్జీవో సంఘం పి. శ్రీనివాస్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు, జిల్లా వైద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో చింతమనేని ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దెందులూరు: ఆరోగ్యకేంద్రాల్లోని సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, అనారోగ్యంతో బాధపడే వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి వారికి తామున్నాం అనే భరోసా కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు మండలం గోపన్నపాలెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టీని స్వయంగా పరిశీలించి సిబ్బంది విధులకు ఏవిధంగా హాజరవుతున్నారు అనే అంశాన్ని పర్యవేక్షించి వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫోన్లో మాట్లాడుతూ విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఆరోగ్య కేంద్రాల్లోనీ సిబ్బంది పనితీరుని ఉన్నతాధి కారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విష జ్వరాలు కేసులు పెరగటం,

మరోవైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు నేపథ్యంలో ప్రజలు వైరల్ ఫీవర్స్ తో పాటు తీవ్రమైన కీళ్ళ నొప్పులకు గురి అవుతున్న కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్న నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనీ వైద్య అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), క్లస్టర్ ఇంచార్జీ బొడ్డేటి మోహన్, గోపన్న పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రోజా లలిత సహ పలువురు కూటమి నాయకులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు నియోజకవర్గంలో ఈ ఏడాది 2,000 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ తోటలు విస్తీర్ణం లక్ష్యంగా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు

పార్థసారథి తెలిపారు. శనివారం నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో రైతులకు సబ్సిడీపై పామ్ ఆయిల్ మొక్కలను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజక వర్గంలో ముసునూరు, ఆగిరిపల్లి,చాట్రాయి,నూజివీడు మండలాల్లో ప్రస్తుతం 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు అవుతుందని, ఈ ఏడాది మరో 2,000 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ తోటలను విస్తరించాలని లక్ష్యంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ ఏడాది నూజివీడు మండలంలో 600 హెక్టార్లలో మిగిలిన మూడు మండలాల్లో 1400 హెక్టార్లలో పామాయిల్ తోటల విస్తరణ చేయాలని లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు .ఆయిల్ ఫామ్ తోటలు వేసుకునేందుకు హెక్టారుకు నాలుగు సంవత్సరాల పాటు 71 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాష ,ఏపీఎంఐపి పిడి రవికుమార్ పలువురు ఉద్యానవన శాఖ అధికారులు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెన్షన్ల పంపిణీ

సాయంత్రం 6 గంటలకే 92శాతం పెన్షన్ల పంపిణీ

సచివాలయ సిబ్బంది, అధికారులకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ సెప్టెంబర్ నెలలో 2 లక్షల 65 వేల 992 మంది పింఛన్దారులకు పింఛను పంపిణీ చేయవలసి ఉండగా సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో

ఆగస్టు 31వ తేదీ శనివారం ఉదయం నుంచే తుఫాను ప్రభావంతో జిల్లాలోని అన్ని మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నా రహదారుల మీద నీరు పారుతున్నా లెక్కచేయకుండా సాయంత్రం 6 గంటల సమయానికి 2,43,692 పింఛన్లు పంపిణీ చేయడం ద్వారా 91.62శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయుటకు విశేష కృషి చేస్తున్న జిల్లాలోని ఎంపిడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది,ఇతర అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రీ సెల్వి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - రాజానగరం : జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అధిక వర్షాలు నేపధ్యంలో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రమైన రాజానగరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో కంట్రోల్ రూం వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా విధులను కేటాయించాలని సూచించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. కార్యాలయ రికార్డులను, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ పై ఎంపిడిఓలతో సమీక్షా నిర్వహించారు. తహశీల్దార్ ఎన్ లక్ష్మి లావణ్య పాల్గొన్నారు.

ఘనంగా శని త్రయోదశి పూజలు

విశాలాంధ్ర- దేవరపల్లి : దేవరపల్లి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు సామూహిక పూజలు మృత్యుంజయ హెూమం ఘనంగా జరిగింది శ్రావణమాసం శని త్రయోదశి సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు ఆలయ ప్రధాన అర్చకులు గోదావరి రాంబాబు శర్మ ఘనంగా నిర్వహించారు. 108 మంది దంపతులు సామూహిక పూజలు నిర్వహించారు హెూమాలు పూజలు చేయటం వలన ఏలిన నాటి శని దూరం అవుతుందని రాంబాబు శర్మ తెలిపారు ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు గోదావరి రాంబాబు శర్మ గోదావరి కార్తీక్ పొన్న శ్రీనివాస శర్మ లతాల వినోద్ కుమార్ శర్మ తదితరులు హెూమాలు పూజలు నిర్వహించారు అనేకమంది భక్తులు ఉమా రామలింగేశ్వర స్వామిని సందర్శించుకున్నారు.

యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

విశాలాంధ్ర - రాజమండ్రి : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్ను అందించనున్నామన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. దేశవ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను పెంపొందించడం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకున్నామని చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా టయోటా వాహనాన్ని గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ మంది కస్టమర్లకు చేరువ చేయడం తమ లక్ష్యం" అని అన్నారు.

ఒక రోజు ముందుగానే పెన్షన్

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

విశాలాంధ్ర - కాకినాడ : సామాజిక భద్రతలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక 39 వ డివిజన్ రామారావు పేట నందు సచివాలయ సిబ్బంది తదితరులతో కలిసి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్లను అర్హులకు పంపిణీ చేశారు. కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ లబ్ధిదారులకు అందజేస్తుందన్నారని, సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒక రోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన లబ్ధిదారులు అందరికీ పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో వివిధ కారణాల చేత లబ్ధిదారులకు తొలగించిన పెన్షన్ ను వారి అర్హత ఆధారంగా తిరిగి పెన్షన్ అందించే ప్రక్రియను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టనున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రాధాన్యత క్రమంలో హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పెంచిన పెన్షన్ లను లబ్ధిదారులకు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం జరిగిందని, ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కొండబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పునాది

సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ ఓ పునాదివంటిదని రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ అన్నారు. మండలకేంద్రమైన రాజానగరంలోని దివ్య ఇంటర్ కళాశాల నంద విద్యాసంస్థల ఛైర్మన్ బర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ వీరయ్య గౌడ్ మాట్లాడుతూ ఇంటర్ అనేది ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమైన ఘట్టమని చెప్పారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శుభాకంక్షలు చెప్పారు.దీనిలో భాగంగా సీఐ వీరయ్య గౌడ్ ను దివ్య విద్యాసంస్థలు అధినేత ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దివ్య విద్యాసంస్థలు కరస్పాండెంట్ బర్ల సుబ్బలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలోనూ పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం : మండల వ్యాప్తంగా ఎంపిడిఓ కె రమేష్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజాము నుంచే ఎన్ టీ ఆర్ పెన్షన్ పంపిణీ ప్రారంభించారు. ఈ పంపిణీలో మండల అధికారులు, సచివాలయం, ఆశ, అంగన్వాడి ఉద్యోగులు విధులు నిర్వహించారు. మొదటి రోజే మండల వ్యాప్తంగా 96.28 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేశారు అని అన్నారు. అలాగే రఘుదేవపురం గ్రామానికి చెందిన వెంప ఏడుకొండల అనారోగ్య కారణంగా రాజమండ్రి వాసవి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు అని తెలుసుకొని సచివాలయం సిబ్బంది వెంకటేష్, మండలం తెలుగుదేశం సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీనివాసు ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందచేశారు. దీనితో వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కొవ్వూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ సచివాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పెన్షనర్లకు ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచి ఇస్తామని చెప్పిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే నాలుగువేల రూపాయలు పెన్షన్తో పాటు 3000 రూపాయలను కలిపి ఏడు వేల రూపాయలు అందించడం జరిగిందని సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీనే అవ్వతాతలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ అందజేశామన్నారు. కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, తెలుగుదేశం పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ, సూర్యదేవర రంజిత్ కుమార్, మరపట్ల కళాధర్ చక్రవర్తి, బర్ల శ్రీనివాస్, 19వ వార్డు కౌన్సిలర్ కిలాని వీరలక్ష్మి, ఒకటో వార్డ్ కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, మద్దిపట్ల సురేష్, జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, కొడమంచిలి విజయ్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, మడిచర్ల రామచంద్రరావు, తదితర తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయ సిబ్బంది పెన్షన్దారులు పాల్గొన్నారు.

పుల్లమాంబ పదవీ విరమణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : సుదీర్ఘ కాలం విధులను సమర్ధ వంతంగా నిర్వహించి నేడు పదవీ విరమణ చేయుచున్న సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ సేవలు అందించే క్రమంలో చూపిన పనితీరు అభినందనీయం అని జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి సిహెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఐ.కాశయ్య, డివిజనల్ పిఆర్వో ఎమ్.లక్ష్మణాచార్యులు, సహాయ సమాచార కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాలం టైపిస్ట్గా, సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన నేతల పుల్లమాంబ 31.8.2024 పదవీ కార్యక్రమం స్థానిక ఆనం కళాకేంద్రం సర్వరాయ వేదికపై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లమాంబ, శ్రీనివాస శర్మ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేసిన తోటి ఉద్యోగులకు, స్నేహితులు, బంధు మిత్రులకు ఎన్.పుల్లామాంబ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ చేసి సన్మానం చేసిన వారిలో సహాయ ఇంజనీర్ కె.శాంతి కుమారి, లైబ్రేరియన్ వి. శేఖర్, టైపిస్టు సిహెచ్. రామకృష్ణా, ఈ సురేష్, జూనియర్ అసిస్టెంట్ కే సోమ శేఖర్, సిబ్బంది పి. వెంకటేశ్వరరావు, రమణ, జానీ, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లిలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా పాత ఊరు సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. దయాలసిస్ పేషెంట్లు అయిన వల్లభ శెట్టి రమణమ్మ, యరమళ్ళ మాణిక్యంలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు పెన్షన్లు అందించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 11:30 గంటలకి 50 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేశారని గత ప్రభుత్వానికి ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, మారిశెట్టి భద్రం, దోమ్మా శ్రీను, దిడ్డి శ్రీను, అడబాల రామాంజనేయులు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, తెలగ రెడ్డి వీర భద్రరావు, రామకుర్తి నరసింహం, బొండా శీను బాబు, కొల్లు త్రిమూర్తులు, కాటేపల్లి భద్రం, పంచికట్ల రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

విశాలాంధ్ర - రాజానగరం : ఒకరి రక్తదానం మరొకరానికి ప్రాణదానమని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజక వర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ పర్యవక్షణలో ధన్వంతరి, సంజీవిని, సత్య సూర్య బ్లడ్ బ్యాంక్ సం యుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజానగరంలో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయ వంతమైంది. సుమారు మూడు వేలమంది శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన దాతలను ఎమ్మెల్యే

స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాల భారిన పడిన క్షతగాత్రులు, అనారోగ్యం పరంగా ఆపదలో ఉన్న వ్యక్తులకు, రోగులకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు ప్రాణాలు నిలపెట్టేందుకు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ పేరిట రక్తదానం సేకరించడం జరిగిందన్నారు. వర్షం కురుస్తున్నప్పటికి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు దాతలకు ధన్యవాదాలు చెప్పారు. జనసేన పార్టీ నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. అనంతరం దాతలకు సర్టిఫికెట్లు ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, బీజేపీ నాయకులు ఏపిఆర్ చౌదరి, జనసేన నాయకులు కంచుపట్ల రామకృష్ణ,తోట రామకృష్ణ,కిమిడి శ్రీరామ్,అడపా శ్రీనివాస్, కుర్రీ నాగబాబు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - పెరవలి : శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు టిడిపి ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన టిడిపి బిజెపి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ఏపిటీఎఫ్ నిరసనలు

విశాలాంధ్ర - తాళ్లపూడి : సిపిఎస్, జిపిఎస్, యూపీఎస్ విధానాలు ఏవీ వద్దంటూ కేవలం పాత పెన్షన్ మాత్రమే కావాలంటూ పాత తాలూకా కేంద్రం కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎపిటీఎఫ్ సంఘం నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సీపీఎస్, జిపిఎస్, యూపీఎస్ విధానాలు ఏ విధంగానూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యం కావని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పెన్షన్‌లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : నారాయణపురంలో ఉన్న శ్రీ గౌతమీ జీవ కారుణ్య వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం ఉదయం సందర్శించి అక్కడ వృద్ధులకు సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు కలెక్టర్ పి ప్రశాంతి అందచేశారు. ఆగస్ట్ నెలకు చెందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు వృద్ధులకు తెలియచేశారు. స్వయంగా జిల్లా కలెక్టర్ వొచ్చి పెన్షన్ అందచెయ్యడం పట్ల వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,39,924 మందికి ఉదయం నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక క్రమ శిక్షణతో కూడి అంద చెయ్యడంలో అధికారులు, సిబ్బంది పని తీరును కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఉదయం పది గంటలకే 83 శాతం మందికి ఇంటి వద్దనే పంపిణి చేసినట్లు తెలిపారు. అదరపు కమిషనర్ పిఎమ్ సత్యవేణి పాల్గొన్నారు.

మేధ ఉత్సవాలకు సన్నద్ధం

విశాలాంధ్ర - రాజానగరం :తమ విశ్వవిద్యాలయంలో ఈనెల 13నుండి మేధ ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నద్ధమైనట్లు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎస్ శర్మ అన్నారు. మండలంలోని జిజియు వర్సిటీ నందు ఇందుకు సంబంధించి పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతు జిజియు వర్సిటీ నందు ఈ నెల 13 నుండి రెండు రోజులు పాటు మేధ ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.మేధలో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో, ఇంట్రాక్టివ్ వెబ్ డిజైన్, హ్యాక్ థాన్,రోబో రేస్, టెక్నికల్ క్విజ్, టెక్నికల్ టాక్స్, ఫిలిం మేకింగ్, ట్రజర్ హంట్ తోబాటు స్పాట్ ఈవెంట్స్ కూడా ఉంటాయని చెప్పారు. వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం . శ్రీనివాసరావు,గైట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ టి.జయానంద కుమార్, డాక్టర్ ఎంవిఎస్ బాబు, డాక్టర్ పిజి రామానుజం, డాక్టర్ కె.వల్లి మాధవి,డాక్టర్ ఎస్. రామచంద్రన్, డీన్ డాక్టర్ ఎన్.లీలావతి, మేధ కన్వీనర్లు డాక్టర్ బి.సుజాత, డాక్టర్ ఆర్.తమిళ కోడి తదితరులు పాల్గొన్నారు.

జోరు వర్షంలోను పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ ఒక రోజు ముందుగా శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగింది. వర్షం సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు మండలం కొమరిపాలెం లో పెన్షన్ దారుల ఇంటింటికి స్వయంగా వెళ్లి పింఛన్లు సొమ్ము అందజేశారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉదయం 4:30 గంటలకు పెన్షన్లు పంపిణీ ప్రారంభించి ఉదయం ఏడు గంటల సమయానికే దాదాపు 80 శాతం పంపిణీ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లు లేకపోతే పెన్షన్ల పంపిణీ జరగదని చెప్పడం కోసం విశ్వ ప్రయత్నం చేశారని కానీ వాలంటీర్లు లేకుండానే సచివాలయం సిబ్బందితో మూడో నెల కూడా పెన్షన్లు తెల్లారే సమయానికే 70 శాతం విజయ వంతంగా పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం : పింఛన్ల పంపిణీ ప్రతి నెల పండుగల కనిపిస్తోందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రి దుర్గేష్ మండలంలోనికే సావరంలో లబ్ధిదారులకు వారి వారి ఇళ్లకు వెళ్లి పింఛన్ల నగదు ను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే పింఛన్లను ఇంటింటికి అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల రక్షణ గేయంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ నార్ని రామకృష్ణ, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, కూటమి పార్టీల మండల అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందు పెన్షన్ పంపిణీపై హర్షం

రావులపాలెం - విశాలాంధ్ర : ఒక్కరోజు ముందే పింఛన్‌దారులకు, ఘనంగా పింఛన్లను, ఉమ్మడి కూటమి ప్రభుత్వం పంపిణీపై హర్షం వ్యక్తం చేస్తున్న పింఛనుదారులు, ప్రజలు పింఛన్దారుల కళ్ళల్లో ఆనందాలను చూసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారి చేతుల మీదుగా ఇంటి వద్దనే పెన్షన్‌దారులకు పింఛన్ పంపిణీ ప్రజలు మెచ్చిన నాయకుడు అంటే మన ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వారి లాగే ఉండాలంటూ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లోని పలు గ్రామాలలో శనివారం కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానంద రావు వారు స్వయంగా పాల్గొని, పింఛన్దారుల ఇంటి వద్దకే వెళ్ళి, ఒక్కరోజు ముందే పింఛన్దారులకు పింఛన్ ను, పంపిణీ చేసి ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు, సచివాలయ సిబ్బందితోపాటు సంబంధిత ఎమ్మెల్యేలు, తమ, తమ నియోజకవర్గాల్లో గ్రామ నాయకులు, మండల నాయకులు, సచివాలయ, పంచాయితీ ఉద్యోగస్తుల సహకారంతో, ఘనంగా పింఛన్దారులకు రాష్ట్రవ్యాప్తంగా, గ్రామ, గ్రామాన పింఛన్లను పంపిణీ

చేసి ఉన్నారు. శాసనసభ్యులు బండారు సత్యానంద రావు వారు స్వయంగా పర్యటించి, జోరు వానను సైతం లెక్కచేయకుండా, ఇంటింటికి వెళ్ళి, పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం, చాలా హర్షణీయ మన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఉమ్మడి కూటమి ప్రభుత్వమే అధికారం చేపడుతుందని, తిరుగులేని విధంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని, నిరుద్యో గ యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెండుగా, ఉమ్మడి కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందని, తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వానికి, రాబోయే రోజుల్లో మరింత అపూర్వ ఆదరణతో తిరుగులేని శక్తిగా ముందుకు దూసుకుపోతుందని, పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉన్నారు.

సమాచార శాఖ సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ పదవీ విరమణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సుదీర్ఘ కాలం విధులను సమర్థ వంతంగా నిర్వహించి నేడు పదవీ విరమణ చేయుచున్న సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ సేవలు అందించే క్రమంలో చూపిన పనితీరు అభినందనీయం అని జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి సీహెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఐ.కాశయ్య, డివిజనల్ పిఆర్వో ఎమ్. లక్ష్మణ చార్యులు,సహాయ సమాచార కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాలం టైపిస్ట్ గా, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన నేతల పుల్లమాంబ శనివారం

పదవీ విరమణ స్థానిక ఆనం కళాకేంద్రం సర్వారాయ వేదికపై ఘనంగా నిర్వహించారు. పుల్లమాంబ, శ్రీనివాస శర్మ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ చేసి సన్మానం చేసిన వారిలో సహాయ ఇంజనీర్ కె. శాంతి కుమారి, లైబ్రేరియన్ వి.శేఖర్, టైపిస్టు సిహెచ్. రామకృష్ణ, ఈ సురేష్, జూనియర్ అసిస్టెంట్ కే సోమ శేఖర్, సిబ్బంది పి. వెంకటేశ్వరరావు, రమణ, జానీ, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి శృంగార వల్లభుడి ఆలయానికి తుఫాన్ ఎఫెక్ట్

విశాలాంధ్ర - పెద్దాపురం : స్వయంభూ తిరుపతి శృంగార వల్లభుడి ఆలయానికి తుఫాన్ ప్రభావం తగిలింది. ప్రతీ శనివారం వేల మంది భక్తులు స్వామి వారి దర్శనానికి వస్తుండేవారు. ఏకతాటిగా కురుస్తున్న కుండపోత వర్షంతో భక్తులు తాకిడి తగ్గింది. ఆలయ ఈఓ వడ్డీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో

అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి 97,453. రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. సుమారు ఐదు వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు. సుమారు మూడు వేలమంది భక్తులు అన్నదానంకు హాజరయ్యారన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, మొయిళ్ల రాయన్న, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ వారి సతీమణి వెంకటేశ్వర దేవి సామాన్య భక్తురాలుగా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బి.కిషోర్ కుమార్ తెలిపారు.

మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం, షాదీఖానా ఆవరణలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన నాయకులు నల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో నల్లా ఇంద్రాణి మెమోరియల్, జీఎస్ఎల్ హాస్పటల్ వారి సౌజన్యంతో, మల్టీ స్పెషాలిటీ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రసంగించిన బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం రూరల్ ప్రధాన కార్యదర్శి దేగల వెంకటరమణ పప్పుల కర్ణం, జనసేన నాయకులు, వీరమహిళాలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో హామీలు అమలు చేస్తున్నాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సామాజిక భద్రతలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రకాష్ నగర్ నిర్వహిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో శాసనసభ్యులు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ఆగస్టు నెల పెన్షన్ పంపిణీకి సంబంధించి సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31న

అర్హులైన లబ్ధిదారులు అందరికీ పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రాధాన్యత క్రమంలో హామీలను నెరవేర్చుతున్నామన్నారు. యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణను అందిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రోత్సహించండి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : వివిధ ప్రాంతాల నుండి హస్తకళాకారులు, నేత కార్మికుల కళాత్మకంగా తయారు చేసే ఉత్పత్తులు వినియోగదారులకు అందించే క్రమంలో గాంధీ శిల్ప బజార్ వేదికను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్, నందు హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న హస్తకళలు, కళాత్మక వస్త్రాల విక్రయ ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, వివిధ స్టాల్స్ సందర్శించారు. స్థానిక సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర హస్త కళాకారుల సంస్థ ఈడీ ఎమ్. విశ్వ, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.అపర్ణ లక్ష్మీ పాల్గొన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హస్తకళల అభివృద్ధికి, చేతివృత్తులు, చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ రాయితీలను అందిస్తుందన్నారు. భారత ప్రభుత్వం

సహకారంతో వినియోగదారుల అభిరుచికి అనుకూలంగా ఉత్పత్తులను తయారుచేసి ఇటువంటి వేదికల ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కళకు వెల కట్టలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హస్త కళలు, చేనేత ఉత్పత్తులు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్.విశ్వ మాట్లాడుతూ గాంధీ శిల్ప బజార్ను డెవలప్మెంట్ కమీషనర్ (హస్తకళలు), కార్యాలయం, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ స్పాన్సర్ చేస్తుందన్నారు.

వైరల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్రేయపురం: ప్రజారోగ్యం విషయంలో వెనకాడేది లేదని వైరల్ వ్యాధులపై అధికారులు, ఉద్యోగుల అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రబలుతున్న వ్యాధుల పట్ల చర్యలు తీసుకునేందుకు ఆరోగ్య, పంచాయితీ, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ అధికారులతో సత్యానందరావు టేలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆరోగ్యశాఖ ఫీవర్ సర్వే నిర్వహించాలని, పంచాయితీ అధికారులు శానిటేషన్ పనులు చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయి వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలని సత్యానందరావు కోరారు. అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుమలత పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేయించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలికలు, విద్యార్థినిలు, యువతులపై రోజురోజుకీ అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని, చివరికి విద్యా సంస్థల్లో కూడా రక్షణ లేకుండా పోయిందనేది గుడ్లవల్లేరు ఘటనతో నిర్ధారణ అయిందన్నారు. ఘటనలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి తేటతెల్లం అయ్యిందన్నారు. జరిగిన సంఘటన యాజమాన్యం బయటకు రాకుండా తొక్కి పెడుతోందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహ వార్డెన్, కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విచారణ జరిపించి చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య తరఫున విద్యార్థినిలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

రోబోటిక్ కాలు ఉచితం

విశాలాంధ్ర- తాళ్ళపూడి : దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో సుదిక్షన్ ఫౌండేషన్ సహకారంతో నెల్లూరు ప్రాంతానికి చెందిన పదవ క్లాస్ చదువుతున్న ప్రస్విక అనే దివ్యాగురాలికి రూ.1,70,000 విలువ చేసే రోబోటిక్ కాలు ఉచితంగా అందచేసినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. విజయవాడ వెళ్లి వచ్చే ప్రయాణ ఖర్చులు నిమిత్తము తాళ్లపూడికి చెందిన డాక్టర్ మూర్తి ఆర్థిక సహాయం అందించారని, కాళ్ళు, చేతులు లేని 25 సంవత్సరాలలోపు వికలాంగులై చదువు కుంటున్న వారికి రోబోటిక్ లెగ్స్, ఉచితంగ ఇప్పిస్తామని అవసరమైన వారు 9391089381 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens. Visakhapatnam-530020

Case No.: O.A. 611/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

CANARA BANK, Samarlakota(Samalkot) Branch being rep. by its Authorized Signatory.

AND

1. M.S. Enterprises represented by its prop. Guttula Bhavani
2. Guttula Bhavani W/o Guttula Venkata Ramana
3. Guttula Nesellamma W/o Guttula Venkata Rao

To,

D1. M.S.Enterprises being represented by its proprietor Guttula Bhavani, residing atD.No.4-1-52, Vallabhai Street, Cinema Road, Kakinada, Andhra Pradesh-533296

D2. GuttulaBhavani, W/o Guttula Venkata Ramana Hindu, aged 30 years residing at D.No.3-150-2, Settibalija Peta, Pallakadiyam, Rajanagaram Mandal, Kanavara, East Godavari, Kakinada-533296

D3. GuttulaNesellamma W/o Guttula Venkata Rao, Hindu, aged 59 years, residing at D.No.3-150-2, Settibalija Peta, Pallakadiyam, Rajanagaram Mandal, Kanavara, East Godavari, Kakinada-533296

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA/611/2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 17.09.2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 29,54,755.05/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest oversuch assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 17.09.2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Assistant Registrar
Debt Recovery Tribunal, Visakhapatnam

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, NarayanaBhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: 0.A. 822/2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Canara Bank, (Erstwhile Syndicate Bank) Dairy Farm Centre Kakinada Branch

Vs

Sri Purrey Srinivas and another

To:

D1. Sri Purrey Srinivas S/o P. Veerabhadram, aged about 36 years, residing at Door No. 3/177/14, Road No. 2, Subba Rao Nagar, Vakalapudi, Kakinada, East Godavari, Andhra Pradesh-533005.

D2. Sri Gude Venkata Satyanarayana S/o G. Appa Rao aged 39 Years, residing at D. No.41/2/1, Manjula Vari Street, Budampeta, Vakalapudi, Kakinada, East Godavari, Andhra Pradesh-533005.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA/822/2023 was listed before Hon'ble Presiding Officer/Registrar on 09.10.2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act. (OA) filed against you for recovery of debts of Rs. 44,45,155.47/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest oversuch assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 09.10.2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Assistant Registrar
Debt Recovery Tribunal, Visakhapatnam

ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : జిల్లాలో 2 లక్షల 39 వేల 924 మందికి రూ.102 కోట్ల 31 ల క్షల 63 వేల 500 రూపాయలు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటో గ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లి, ఉండ్రాజవరం మండలం కె.సావరం, నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారు లకు అందించడం జరిగిందన్నారు. నిడదవోలు అర్బన్ సంబంధించి 4295 మందికి ఒక కోటి 88 లక్షల 48 వేల 500, నిడదవోలు రూరల్ సంబంధం చి 10520 మందికి 4 కోట్ల 50 లక్షల 78 వేల 500, ఉండ్రాజవరం మండలంలో 10 వేల 483 మందికి 4 కోట్ల 46 లక్షల 81 వేల 500 పెరవలి మండలం 10 వేల 371 మందికి 4 కోట్ల 36 లక్షల 57 వేల రూపాయల పెన్షన్లు నగదు చెల్లింపు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిడదవోలు నియోజక వర్గంలో రూ.11 కోట్లతో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్లు లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందులు దుర్గేష్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, నియోజవర్గ నాయకులు, అధికారులు మండల ప్రత్యేక అధికారి, ఎ.దుర్గేష్ ఎంపి డిఓ, పి. శామ్యూల్, మండల తాహి సిల్దార్ బి. నాగరాజు నాయక్, ఉప్పులూరు రామ్మోహన్ రావు, యం. డి. అక్రమ్, ముప్పిడి రాజరత్నం, తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్ రంగంలో యువతకు ఉపాధి

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రస్తుతం బ్యూటీ పార్లర్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఆ దిశ గా కాకినాడ నగరంలో యువతీ, యువకులకు మరింత ఉపాధి లభించాలని కాకినాడ పార్లమెం ట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం కాకినాడ లోని 50 బిల్డింగ్ సెంటర్లో రెండు అంతస్తుల్లో నూతన నిర్మించిన మిస్టర్ అండ్ మిసెస్ మెన్ అండ్ ఉమెన్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మెన్ అంతస్తును కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఉమెన్స్ అంతస్తును ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్స్ నల్లమిల్లి శృతి రెడ్డి, డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, ప్రముఖ అడ్వకేట్స్ అద్దేపల్లి మురళీధర్ ప్రారంభించారు. సూర్య చంద్ర హోమియో ఆసుపత్రి ఎండీ డాక్టర్ సలాది సూర్య కిరణ్, శ్రీ రాఘవేంద్ర చిట్స్ అధినేత రాఘవేంద్ర రావు, కోటయ్య స్వీట్స్ అధినేత లక్ష్మణ్, న్యాయవాది వంకాయల శ్రీరామ్మూర్తి, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగా వెంకట శివరామకృష్ణ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు అల్లుమల్లు ఎలియా, దుర్గారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో సామాజిక భద్రత పెన్షన్ లను పంపిణీ చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు. సకినాల గణపతి, అల్లూరి పెద్ద కృష్ణారాజు, గొల్లపెట్టి సత్తిపాండు, కుడుపూడి వెంకటేశ్వర్లు, బండారు శ్రీను, వీటి రాజు, చిలకమూర్తి శివ కృష్ణ, కుంచెనపల్లి దొరబాబు, మంచె వెంకటేశ్వ రావు, వెనిగట్ల త్రిమూర్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

92 శాతం పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - కరప : మండలంలోని ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను శనివారం 92శాతం పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, తదితర ఉద్యోగులు ఉదయాన్నే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెన్షన్ కంపెనీలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి కరపలో పెన్షన్ పంపిణీలో పాల్గొని పలువురికి పెన్షన్ అందించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు నూరుకుర్తి వెంకటేశ్వర్లు వృద్ధులకు పెన్షన్ అందించారు. కాకర్ల బుజ్జి బాబు చౌదరి, దేవు వెంకన్న, భోగిరెడ్డి గంగాధర్, దుర్గారావు, వెంకటలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

వాడీవేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని మున్సిపల్ కౌన్సిల్ ధ్వజమెత్తింది. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నిత్యం అందుబాటులో శనివారం వారపు సంతతో పాటు సంత మార్కెట్ అభివృద్ధికి కౌన్సిల్ ముందడుగు వేస్తోందన్నారు. త్వరలోనే సంత మార్కెట్ మరింత అభివృద్ధి తమ వంతు కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ త్సలికి సత్యభాస్కర్ మాట్లాడుతూ సంత మార్కెట్ అభివృద్ధితో పాటు మార్కెట్ను ఆనుకుని ఉన్న మున్సిపాల్టీకి అప్పగించిన నాలుగు ఎకరాలు ఆర్టీసి స్థలం ను డంపింగ్ యార్డుగా అభివృద్ధి చెయ్యాల న్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లా డుతూ పెద్దాపురం శతాబ్ది పార్కు అభివృద్ధి చేస్తున్నామని, ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేశామన్నారు. మెయిన్ రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఎన్నిసార్లు చెప్పినా అధికారులు నిర్లక్ష్యం కట్టొచ్చినట్లు కనిపిస్తోంద న్నారు. కృష్ణావూజీ మాట్లాడుతూ పెద్ద పెద్ద వర్కులు చేసే కాంట్రాక్టర్ల సందుల్లో ఉన్న చిన్న సీసీ రోడ్లు నిర్మాణాలపై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇంజినీరింగ్ అధికారులను నిలదీశారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై వాడివేడి చర్చ కొనసాగిం ది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి, వైస్ చైర్మన్ కనకాల మహా లక్ష్మి, డిఈ ఆదినారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదురాజు, కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆరెళ్ళి వీర్రాఘవులు, పెంటకోట సత్తిబాబు, కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తక్షణ సహాయ చర్యలు చేపట్టండి : కలెక్టర్

విశాలాంధ్ర - భీమవరం: జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజల కు ఎలాంటి ఇబ్బంది కలగకుం డా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారుల ను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు అందరూ కూడా వారి ప్రధాన కార్యస్థానాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్లో 24 గంటలు పని చేసే విధంగా 08816-299219 ఫోన్ నెంబర్ తో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ఎవరైనా సరే ప్రజలు, ఇతరులు, వర్షాల వలన ఇబ్బం దులు పడుతుంటే వెంటనే సంప్రదించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బలహీనంగా ఉన్న కాలువ, డ్రైన్, చెరువుగట్లను పరిశీలించి పటిష్ట పరచాలన్నారు. నందమూరి అక్విడెక్ట్, ఎర్ర కాలువ, యనమదుర్రు డ్రైన్ పూర్తి పర్యవేక్షణ చేసి, సంబంధిత గ్రామాల ప్రజల ద్వారా సమా చారం అందిన వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి నిత్యావసర వస్తువుల పంపిణీ చేపట్టాలన్నారు. సంయుక్త కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అల్పపీడనంతో జోరుగా వర్షాలు

విశాలాంధ్ర - కరప : అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురవడంతో జన జీవనం స్తంభించిపోయింది. బయటికి వెళ్ళేందుకు అవకాశం లేకుండా నిరంతరాయంగా వర్షం పడుతూనే ఉంది. ఈ ముసురు ఎన్ని రోజులు ఉంటుందోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా కొనసాగితే వరి పంట రెండోసారి నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్కూళ్లకు సెలవులు ప్రకటించిం ది. తుఫాన్ బలపడి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పడంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. ఎటు చూసినా రోడ్లు డ్రైన్లు నీట మునిగి నీరు ఏరులై పారుతుంది. దీంతో జనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటీని పరిశీలించిన మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర - నూజివీడు : నూజివీడు ట్రిబుల్ ఐటీలో విద్యార్థుల సౌకర్యాల విషయంలో సమూలమైన మార్పులు రావాలని, విద్యార్థులు చదువుకునేందుకు చక్కని వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌ను శనివారం మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, మెస్‌లను పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీ విధానాన్ని, కిచెన్, మెస్‌లలో పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. త్రాగునీటిని స్వయంగా తాగారు. విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన నూజివీడు ట్రిబుల్ ఐటీలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చాలా సీరియస్‌గా ఉన్నారని, నూజివీడు ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు చదువుకు నేందుకు చక్కని వాతావరణం కల్పించాలని ఆదేశించారన్నారు. కిచెన్‌లో పాత్రలను శుభ్రం చేయడం, కిచెన్, మెస్‌లలో పరిశు భ్రతకు ఆధునిక టెక్నాలజీ యంత్ర పరికరాలను ఉపయోగిం చాలన్నారు. ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్, పరిపాలనాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : జిల్లాలో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ సూచించారు. శనివారం ఏలూరులోని తమ్మిలేరు కాలువ ప్రవహిస్తున్న అమీనాపేటలో బ్రిడ్జి, పడమర లాకులు, తూర్పు లాకులు, వైయస్సార్ కాలనీ ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలు గురించి అధికారులకు పలు సూచన సలహాలు అందించారు. తమ్మిలేరు పరివాహక ప్రాం తాలు వరద ముంపునకు గురి కాకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్, వన్ టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ మదీనా భాషలను ఆదేశించారు. ఈ ప్రాంతంలో పికెటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వరద ప్రభావిత విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో సిబ్బందిని నియమించాలని ఎస్పీ కిషోర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏమైనా వరద ప్రమాదాలు సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100కు డయల్ చేస్తే తక్షణ సహాయం అందిస్తారని సూచించారు.